దేశానికే ఆదర్శనీయంగా సీఎం జగనన్న సంక్షేమ పాలన

ఎంపీ కోటగిరి శ్రీధర్



పత్తేపురంలో సీఎం జగన్ చిత్రపటానికి ఆసరా లబ్ధిదారులతో కలిసి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీ కోటగిరి, జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ, కారుమూరి సునీల్, ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: సంక్షేమ పాలనతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. శనివారం పత్తేపురంలో వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా లబ్ధిదారులకు నాలుగో విడత ఆసరా నగదు జమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమంలో తండ్రిని మించిన తనయుడిగా సీఎం జగన్ అందరి మనసుల్లో కొలువయ్యారని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన సామాజిక భద్రత పింఛన్లు ప్రజల గడప వద్దకు చేరుతున్నాయన్నారు. ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త కారుమూరి సునీల్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా చేయుతనిచ్చేందుకు సీఎం జగన్ రుణమాఫీ, సున్నా వడ్డీ, స్త్రీనిధి, ఉన్నతి తదితర పథకాలతో ఎంతో మేలు చేశారన్నారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ ప్రజారంజక పాలన రాష్ట్రంలో కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావాలని సూచించారు. నిడమర్రు మండలంలో ఆసరా నాలుగో విడతలో రూ.9.2 కోట్లు నిధులు 1010 డ్వాక్రా గ్రూపులకు జమ చేశామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న ప్రతి లబ్ధిదారు గుండెల్లో నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా చిననింద్రకొలను, పెదనింద్రకొలను తోకలపల్లి, దేవరగోపవరం, ఆముదాలపల్లి, బైనేపల్లి, నిడమర్రు గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు వైఎస్సార్ ఆసరా నగదును జమ చేసారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశి, సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ మరడా రమావతి తదితరులున్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసరాజు



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎంపీపీ శ్రీనివాసరాజు

ఏలూరు రూరల్: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. శనివారం మధ్యాహ్నం ఏలూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణుల ఆర్థిక పరిస్థితి మెరుగు కావడంతో పాటు అర్బన్ స్థాయి మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఏలూరు రూరల్ మండలంలోని 15 గ్రామాల్లో సుమారు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తవడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సహకారంతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, ఓవర్‌హెడ్ ట్యాంకులు, కొత్త పైప్‌లైన్, తాగునీరు సరఫరా, సచివాలయం, వైఎస్సార్ క్లినిక్, ఆర్‌బీకే భవనాల నిర్మాణాలు 99 శాతం పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఎంపీడీఓ బి.ప్రణవి పరివేక్షణలో నిర్వహించిన ఈ సమావేశంలో జెడ్పీటీసీ మండల సరస్వతి, ఎంపీటీసీ సభ్యులు బోడిగడ్డ కుమారి, కాకర్ల తంబి, బలే స్వాతి, బలే సత్యప్రసాద్, సర్పంచ్‌లు వర్రి లక్ష్మీ దుర్గ, వేజెళ్ల గోపాలకృష్ణంరాజు, ఎంఈఓ రంగయ్య, ఎంఏఓ జీవనసంధ్య తదితరులు హాజరయ్యారు.

జగనన్నకాలనీ రోడ్లుకు రూ.1.40 కోట్లు

ఎంపీపీతో పాటు రాష్ట్ర వడ్డి కుల కార్పొరేషన్ డైరక్టర్ మండల కొండలరావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తేరా ఆనంద్ జగనన్నకాలనీల్లో రోడ్ల అభివృద్ధిపై ప్రశ్నించగా, 11 జగనన్న కాలనీల్లో రోడ్ల అభివృద్ధికి రూ.1.40 కోట్లతో ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదించామని హౌసింగ్ ఏఈ లక్ష్మణ్‌కు వివరణ ఇచ్చారు. త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. జగనన్న కాలనీల్లో వేలాది స్థలాలకు సరిహద్దు రాళ్లు పాతామని తహసీల్దార్ జె.శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఉదయం కోమటిలంక జగనన్నకాలనీల్లో ఇళ్ల స్థలాలకు సరిహద్దు రాళ్లు పాతుతామన్నారు.

తాగునీరు విడుదల

రాబోయే వేసవిలో ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొనకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జాలిపూడి కోఆపరేటివ్ సొసైటీ త్రిసభ్య చైర్మన్ బొల్లి ముంత రాము, కలకుర్రు సర్పంచ్ బలే నాగప్రసాద్ తదితరులు కోరారు. దీనిపై స్పందించిన ఇరిగేషన్ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కృష్ణ కెనాల్ నుంచి 300 క్యూసెక్కుల నీరు విడుదలయ్యిందన్నారు. కొద్దిరోజుల్లో ఈ నీరు ఏలూరు రూరల్ గ్రామాలకు చేరుకోవచ్చని తెలిపారు. దీనిపై స్పందించిన ప్రజాప్రతినిధులు గోదావరి, కృష్ణ నుంచి మరింత నీరు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ స్తంభాలను మార్చాలి

కోమటిలంక వద్ద చెరువుల మధ్య నుంచి వేసిన విద్యుత్ స్తంభాలను తొలగించి, రోడ్డు గూండా వేయాలని కోమటిలంక సర్పంచ్ యోహాన్ ట్రాన్స్‌కో ఏఈ రాజ్‌కుమార్‌ను అభ్యర్థించారు. చాటపర్రు 1, 2 వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని సర్పంచ్ గుడిపూడి రఘు, మల్కాపురంలో కొత్తగా నాలుగు విద్యుత్ స్తంభాలు వేయాలని సర్పంచ్ పత్యాల సునీత కోరారు.

సీఎం సభాస్థలి, హెలీప్యాడ్ పరిశీలన



దెందులూరు సహారా గ్రౌండ్‌లో సీఎం బహిరంగ సభ, హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొఠారు

దెందులూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఫిబ్రవరి 1వ తేదీన దెందులూరు సహారా గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఎన్నికల సన్నాహక సభ స్థలాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు పరిశీలించారు. వేదిక, బారికేడ్లు, తాగునీరు, పార్కింగ్, స్వాగత ద్వారం, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు మిగిలిన మౌలిక వసతుల ఏర్పాట్లపై చర్చించారు. కృష్ణా, ఉమ్మడి పశ్చిమగోదావరి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ఎన్నికల సన్నాహక సభను విజయవంతం చేసేందుకు వైఎస్సార్ సీపీ అన్ని విభాగాల కుటుంబ సభ్యులు విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్రకుమార్, జిల్లా కమిటీ సభ్యులు పోకల రాంబాబు, సానిగూడెం సర్పంచ్ శనపల్లి రామకృష్ణ (విష్ణు), ఎంపీటీసీ తాళ్లూరి నాగరాజు, నాయకులు సంపంగి వేణుగోపాల్ తిలక్, ఏనుగు రామాంజనేయులు, కట్టా ఏసుబాబు, చల్లా మేరి రాజు, బొద్దు సతీష్, తోట పద్మారావు, కొంగర రత్నకుమార్ అబ్బాస్, తోట అజిత్ ఉన్నారు.

భీమడోలు అభివృద్ధికి సర్పంచ్ విశేష కృషి



భీమడోలులో సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: భీమడోలు పంచాయతీ సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలులోని మండల సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ ఇంటి వద్ద శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించింది. ఫిబ్రవరి 1న దెందులూరులో నిర్వహించే ఎన్నికల శంఖారావం సన్నాహక సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులంతా యుద్ధ సైనికుల్లాగా పని చేయాలని వాసుబాబు పిలుపు నిచ్చారు. ఇటీవల తిరుమల తిరుపతిలో జరిగే జాతీయ స్థాయి సదస్సులో ఆరోగ్యవంతమైన గ్రామంలో భాగంగా భీమడోలులో విజయవంతంగా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేసి వివిధ రాష్ట్రాల ప్రతినిధుల సదస్సులో ప్రశంసలు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏలూరులో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఇతర జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌గా పాము సునీతామాన్‌సింగ్‌గా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్‌ను దుశ్శాలువాతో ఎమ్మెల్యే వాసుబాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు పాల్గొన్నారు.

వైభవంగా గోగులమ్మ జాతర



జల్లికొమ్మర గోగులమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుబాబు

గణపవరం: జల్లికొమ్మర గ్రామ ప్రజల ఆరాధ్యదైవం, గ్రామ దేవత గోగులమ్మవారి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు. ఈనెల 28న ఆదివారం అమ్మవారి నైవేద్యాల సమర్పణ కార్యక్రమం వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి, శోభాయమానంగా తీర్చి దిద్దారు. గ్రామానికి చెందిన ఆడపడుచులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు, బంధు మిత్రుల రాకతో గ్రామం కళకళలాడుతోంది. అమ్మవారి జాతర సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయం వద్ద నిప్పుల గుండం నిర్వహించారు. అమ్మవారి ఘటాలను గ్రామంలో ఊరేగించారు. శనివారం గ్రామస్తులు అమ్మవారికి చలిమిడి పానకాలు పోశారు. సర్పంచ్ కురెళ్ల వెంకటరత్నం, మాజీ సర్పంచ్ కురెళ్ల త్రిమూర్తులు, ఎంపీటీసీ సభ్యుడు బుద్దాల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు బుద్దాల అర్జున్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మద్యం విక్రేత అరెస్టు

పెదపాడు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పెదపాడు పోలీసులు తెలిపారు. మండలంలోని సత్యవోలులో బేత దుర్గ ఫణీంద్ర అక్రమ మద్యం విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో ఏలూరు జిల్లా ఎస్పీ డీ మేరీ ప్రశాంతి, నూజివీడు డీఎస్పీ అశోక్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు పెదవేగి ఎస్సై కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విక్రయ కేంద్రంపై దాడి చేసారు. బేత దుర్గ ఫణీంద్ర తన ఇంటిలో ఉంచిన 8 క్వార్టర్ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఫణీంద్రపై పెదపాడు ఎస్సై కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలకు గ్రీన్ చాక్ బోర్డు అందజేత

ఉంగుటూరు: దాతలు సహకారం అందిస్తే పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని మానవత రీజనల్ చైర్మన్ పుప్పాల గోపి అన్నారు. ఉంగుటూరు మండల మానవతా శాఖ ఆధ్వర్యంలో కైకరంలోని కొత్తూరు ఎంపీపీ పాఠశాల కావల్సిన గ్రీన్ చాక్ బోర్డు శనివారం అందజేశారు. మానవత మండల అధ్యక్షుడు గంజి రవి, వార్డు మెంబర్ శానం సత్తిబాబు, జిల్లా విజిలెన్స్ ఫుడ్ కమిటీ సభ్యుడు కోనే వీరవెంకట సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ సభ్యుడు గంజి ప్రభాకర్ రావు, గ్రామ ఎంపీటీసీ-3 పంతులు వెంకన్న బాబు,విద్య కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

4న పీఎంపీల మహాసభ

భీమడోలు: ఫిబ్రవరి 4న విజయవాడలో నిర్వహించనున్న గ్రామీణ వైద్యుల సమైక్యత శంఖారావం మహాసభను విజయవంతం చేయాలని జిల్లా పీఎంపీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.జయరామ్ అన్నారు. భీమడోలులోని సంత మార్కెట్ వద్ద గల అమ్మవార్ల ఆలయ ప్రాంగణంలో శనివారం పీఎంపీ మండల యూనిట్ సర్వసభ్య సమావేశం మండల కన్వీనర్ రంజాన్ అలీ అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎం.జయరామ్ మాట్లాడుతూ విజయవాడలో ఫిబ్రవరి 4న మధ్యాహ్నం 2 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు ఎస్.ఉమశంకర్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి వైభవోత్సవానికి ఏర్పాట్లు



మండలపర్రులో వేదికను పరిశీలిస్తున్న ఎంపీ శ్రీధర్, కారుమూరి సునీల్, ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం మండలపర్రు పెదబాబు స్థల ప్రాంగణంలో నిర్వహిస్తున్న వేంకటేశ్వరస్వామి వైభవోత్సవ వేదికను శనివారం ఎంపీ కోటగిరి శ్రీధర్, ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త కారుమూరి సునీల్‌కుమార్, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పరిశీలించారు. తిరుమల నుంచి తీసుకువచ్చిన శ్రీవారు, అమ్మవార్ల ప్రతిరూపాలకు ఉదయం నుంచి వైభవోత్సవం నిర్వహిస్తున్నట్లు టీటీడీ పాలక మండలి సభ్యుడు గాదిరాజు వెంకట సుబ్బరాజు తెలిపారు. టీడీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితుల బృందం ఆధ్వర్యంలో ఈ విశిష్ట పూజలు నిర్వహిస్తారన్నారు. ఉదయం 7గంటలకు సుప్రభాత సేవ, అనంతరం తోమాల, కొలువు సహస్రనామార్చన, స్నాపనం, తిరుమంజనసేవ, ఉస్తవర్ల సమర్పణ, ప్రముఖుల ప్రవచనాలు, అన్నమాచార్య కీర్తలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. 6 గంటల నుంచి స్వామి వారి కల్యాణ మహోత్సవంలో 10 వేల మంది పాల్గొనేలా వేదిక వద్ద ఏర్పాట్లు పూర్తి చేసారు. ఎంపీపీలు అర్ధవరం రాము, ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశి, మండల కన్వీనర్లు సంకు సత్యకుమార్, దండు రాము తదితరులున్నారు.

డిజిటల్ విద్యతో విప్లవాత్మక మార్పు

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మండల విద్యాశాఖాధికారి అయినపర్తి భాస్కర్‌కుమార్ అన్నారు. దుద్దేపూడి పంచాయతీ పరిధిలోని అన్నేవారిగూడెం యూపీ పాఠశాలలోని 8 వ తరగతి చదువుకుంటున్న 17 మందికి ఒకొక్కరికి రూ.30వేల విలువ చేసే బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హెచ్‌ఎం ఎస్‌కే మస్తాన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈవో- 2 అయినపర్తి భాస్కర్‌కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాల్నాటి శ్రీనివాసరావు, ఎస్‌కే మస్తాన్, టీచర్లు జ్యోతిబసు, ఎం.వి జయకుమారి, ఎం.దుర్గాప్రసాదిని, ఝాన్సీ, ఎం.రవిభారతి, శారారాణి, రవికుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం.పాపారావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల ఆన్‌లైన్ సమస్యలకు పరిష్కారం

దెందులూరు: ఇళ్ల స్థలాల మంజూరుకు ఆన్‌లైన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. శనివారం ఎంపీ కార్యాలయంలో జంగారెడ్డిగూడెం వైస్ ఎంపీపీ నర్రెడ్ల వెంకట సుబ్బారావుతో పాటు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఆడమిల్లి శేషయ్య, బర్రా సత్యనారాయణ, ఆడమిల్లి ఆనందరావు, కవులూరి కృష్ణారావు కలిసి సమస్యను తెలపడంతో ఎంపీ స్పందించి జేసీ బీ.లావణ్యవేణితో ఫోన్‌లో మాట్లాడారు. సమస్య పరిష్కారమవుతుందని ఎంపీ అన్నారు.

అధికారులకు ఉత్తమ సేవా అవార్డు

పెదపాడు: మండలంలోని పలువురు అధికారులు శుక్రవారం ఏలూరులో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ఉత్తమ సేవా అవార్డును కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నారు. దీంతో మండలంలోని పలువురు వారికి శుభాకాంక్షలు తెలిపారు. పెదపాడు తహసీల్దార్ జీ విజయకుమార్‌రాజు, వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్, ఎలక్ట్రికల్ ఏఈ రాంబాబు, వెటర్నరీ డాక్టరు వాణీ సంధ్య మండల సర్వే విభాగంలో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లు శ్రీరామ్, ప్రమోద్, విజయలక్ష్మి, దుర్గ ప్రదీప్ ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు.

గోపన్నపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వ్యాధిగ్రస్తులకు వరమని కుటుంబ సభ్యుడిలా ప్రతి ఒక్కరి ఆరోగ్యం, భవిష్యత్తు కోసం పరితపించే ఏకైక వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరికుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగు రామాంజనేయులు అన్నారు. శనివారం గోపన్నపాలెం సచివాలయంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. గోపన్నపాలెం, వేగవరం, గాలాయగూడెం, ఇతర శివారు ప్రాంతాల నుంచి వైద్య శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుని వైద్య సేవలు పొందారు. గోపన్నపాలెం వైద్యులు, సిబ్బంది వైద్య సేవలందించారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం

గణపవరం: పేదల ఆరోగ్యరక్షణకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని గణపవరం మండలం చిలకంపాడు సర్పంచ్ చుక్కా అప్పారావు అన్నారు. శనివారం చిలకంపాడులో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక మాట్లాడుతూ ప్రజల చెంతకు వచ్చి వైద్యసేవలు అందిస్తున్నామని వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పెచ్చెట్టి వెంకటనారాయణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అడవి పంది సంచారం

ఉంగుటూరు: యర్రమిల్లిపాడులో అడవి జంతువు పాదముద్రలు కనిపించడంతో స్థానికంగా కలకలం రేగింది. గ్రామానికి చెందిన పంది పోతురాజు మొక్కజొన్న తోటలో అడవి జంతువు పాదముద్రలు కనిపించాయి. పొలంలో పీవీసీ పైపు ధ్వంసమైంది. పొలంలోకి పులి వచ్చిందని భావించిన రైతు, స్థానికులు అటవీ శాఖ అధికారులకు, చేబ్రోలు ఎస్సై మణికుమార్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడికి వచ్చిన డీఆర్‌వో ఎస్ఈఎస్ కుమార్, నల్లజర్ల, ఏలూరు అటవీ శాఖ అధికారులు, పాదముద్రలు పరిశీలించి అడవి పందివి అని తెలపడంతో రైతు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. డీఆర్‌వో మాట్లాడుతూ పులి జనావాసాల్లోకి రాదని, అధైర్యపడవద్దని తెలిపారు.

క్లుప్తంగా

వాలీబాల్ పోటీ విజేత అంబర్‌పేట



అంబర్‌పేట జట్టును అభినందిస్తున్న వైఎస్సార్ నాయకులు, సచివాలయ ఉద్యోగులు

భీమడోలు: ఆడుదాం ఆంధ్రలో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచిన అంబర్‌పేట క్రీడాకారులను పలువురు అభినందించారు. గణపవంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీల్లో అంబర్‌పేట జట్టు సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో గణపవరం జట్టుపై అంబర్‌పేట జట్టు విజయం సాధించింది. ఆ క్రీడాకారులందరినీ స్థానిక వైఎస్సార్ సీపీ నేతలు, సచివాలయ ఉద్యోగులు అభినందించారు. జిల్లా స్థాయిలో సత్తా చాటాలని వారంతా ఆకాంక్షించారు. విజేత జట్టును వైఎస్సార్ సీపీ నేతలు ఏపూరి రాంబాబు, పిచ్చెట్టి నాగు, గ్రామ కార్యదర్శి వెంకట్రావు అభినందించారు.

స్టీలు కంచాల పంపిణీ

గణపవరం: గణపవరంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులకు మధ్యాహ్నభోజనం చేయడానికి అవసరమైన 150 స్టీలు కంచాలను శనివారం లయన్స్ క్లబ్ క్లబ్ తరఫున అందజేశారు. లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ వెల్లంకి నరేష్, క్లబ్ అధ్యక్షుడు రావూరి నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలో పిల్లలకు తాగునీరు అందించేందుకు దాతల సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సంకు ఏసుబాబు, ఎస్ఎంసీ చైర్మన్ టి. వెంకటలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎ.లక్ష్మీకుమారి, లయన్స్‌క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాయామ కళాశాలకు ప్రశంసాపత్రం

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాలకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ రూ.15 వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేయడం తమకెంతో సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నత్తానియేలు అన్నారు. శనివారం వ్యాయామ కళాశాలలో వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు చేసి కలెక్టర్, ఎస్పీ, జిల్లా జడ్జితో పాటు జిల్లా అధికారులు మన్ననలు పొందారన్నారు. నైపుణ్యం, క్రమశిక్షణతో మాక్‌డ్రిల్ సాంస్కృతిక ప్రదర్శనలకుగాను తమ కళాశాలకు జిల్లాలో ప్రథమ స్థానం లభించిందని ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు.

రాగి వైరు చోరీపై కేసు నమోదు

పెదవేగి : పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి అందులోని రాగి వైరును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని కొప్పులవారిగూడెంకు చెందిన రైతు మాదాల ఫణీంద్ర పోలీసులను ఆశ్రయించాడు. పెదవేగి ఏఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి మండలం కొప్పులవారిగూడెం పంచాయతీకి చెందిన మాదాల ఫణీంద్రకు చెందిన పొలంలో రెండు రోజుల క్రింత ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి రాగి వైరును చోరీ చేశారు. ఏఈ నాగశేషు, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదవేగి ఏఎస్సై శేషుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లయన్స్ సేవలు అభినందనీయం

నిడమర్రు: గ్రామాల్లో గణపవరం లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆ క్లబ్ ఆధ్వర్యంలో క్రొవ్విడిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందించారు. మీనాక్షి కంటి ఆసుపత్రి వైద్యుడు హరినాథ్ రెడ్డి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రావూరి నాగరాజు, మాజీ జోన్ చైర్మన్ కాకర్ల వినాయక్, వాసరెడ్డి భాస్కర్, కేఎస్ విశారద సేవలందించారు.

వేగంగా కుల గణన సర్వే

దెందులూరు: కుల గణన సర్వే గ్రామ గ్రామాన సచివాలయ ఉద్యోగులు వేగవంతంగా చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం రూపొందించిన కులగణన జాబితాలోని అంశాలను కుటుంబ యజమానుల నుంచి అడిగి తెలుసుకుని నమోదు చేయించుకుంటున్నారు. కుల గణన సర్వేను శనివారం ఎంపీడీఓ శ్రీలత, ఏఓ భీమరాజు, దెందులూరు, గోపన్నపాలెం, సానిగూడెం గ్రామాల్లో పర్యవేక్షించారు.

ఐఏఎల్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ఏలూరు (టూటౌన్): ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ముద్రించిన 2024 డైరీని, టేబుల్ క్యాలెండర్‌ను స్థానిక ఆర్ఆర్ పేటలోని స్ఫూర్తి భవన్‌లో అసోసియేషన్ బాధ్యులు బండి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి ఐఏఎల్ నిరంతరం పోరాడుతోందని చెప్పారు. ఏలూరు జిల్లాలో ఐఏఎల్ నిర్మాణానికి న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఐఏఎల్ నాయకులు, సీనియర్ న్యాయవాదులు వాకాడ రాజారావు, పీపీ శాస్త్రి, పీఎస్ చందు, ఏలూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.